జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 15 జూన్ 2025
పేజీలు : 10




## మైనరే కానీ.... కన్నేశాడంటే బైక్ ఖతమే...!

అంతరాష్ట్ర బైక్ దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు
ఐదు బైకులు స్వాధీనం




# స్థానిక సంస్థల ఎన్నికల వైపు
# నాయకుల చూపులు

- మంత్రి సీతక్క ఎన్నికల ప్రకటనతో నాయకులలో అత్యుత్సహం
- నాడు మునుగోడు నియోజకవర్గం మెజార్టీ ఎంపీపీ, జడ్పిటిసి, పంచాయతీలు బిఆర్ఎస్ కైవసం
- గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ ఓట్లు కాంగ్రెస్ వైపు
- ప్రభుత్వ పథకాలతో మునుగోడు ప్రజలలో మారుతున్న స్వరం
- రైతుబంధు రుణమాఫీల ప్రభావం
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడం కాంగ్రెస్ పై వ్యతిరేక ప్రభావం
- టీపీసీసీ, నామినేటెడ్ పదవుల ప్రభావం






7

## తొలగించిన ఏపికి చెందిన 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల్లో చేర్చొద్దు...!

2

## రోడ్లపై పారుతున్న మురుగు నీరు



ప్రధాన మురికి కాలువ డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్లపై రావడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు  సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ . శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా రోడ్లపై ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగు దొడ్ల నీరు డ్రైనేజీ ద్వారా  ప్రధాన మురికి కాలువలో కలిపారని డ్రైనేజీ నిండిపోవడంతో...

## నా రూటు..
# సపరేటు...

### అంటున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తి... ఆటోలో చెత్త సేకరణ

### మురికి కాలువలు శుభ్రం చేస్తూ... సమస్యలపై ఆరా

మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ):

గిదేందిరయ్యా ఈ ఎమ్మెల్యే... ఎప్పుడు అభివృద్ధి అంటాడు... ఎమ్మెల్యే అంటే ఎట్లుండాలే... ఇస్త్రీ నలగని ఖద్దర్ బట్టలు వేసి... పెద్దపెద్ద వాహనాలలో... మంది మార్బలంతో హల్ చల్ చేయాలా...! అధికారులను బెదిరించాలా...

- మిగతా 5లో



# రాంబాబు మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

బత్తినేని హనుమంతరావు



**కోదాడ టౌన్,జూన్ 14 (ప్రజా జ్యోతి):** కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాయపూడి రాంబాబు మరణం గ్రామ శాఖ పార్టీకి తీరని లోటనిఈ సిపిఐ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాదు, ఎఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణలు అన్నారు రాంబాబు శుక్రవారం అకాల మరణం చెందటంతో శనివారం కమ్యూనిస్టు పార్టీ నాయకులు మృతుని నివాస గృహానికి వెళ్లి మృతుని పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాంబాబు కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేసారని తెలిపారు మృతుడు రాంబాబు తల్లి రాయపూడి జానమ్మ గతంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తరపున వార్డు నెంబర్ గా గెలిచారని గుర్తు చేశారు రాంబాబు కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ అన్నివేళలా అండదండలుగా ఉండి ఆదుకుంటామని తెలిపారు అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు గొటేముక్కల కోటి నారాయణ ,పసుపులేటి గోవిందరావు, అల్వాల్ పురం గ్రామ శాఖ కార్యదర్శి నగేష్ కొండా కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ ,మాతంగి రమేష్ ,బంక వెంకటరత్నం మాతంగి సురేష్ , ఫాస్తం సుందరయ్య, నిడిగొండ రాంబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం

– జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి



నిడమానూరు, జూన్ 14(ప్రజాజ్యోతి): అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు.నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో 74 రోజులుగా మజ్జిగ పంపిణీ చేసిన దాతలకు శనివారం సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి లక్ష్యంతో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడీ బాలకృష్ణ ఫౌండేషన్ ద్వారా మజ్జిగ పంపిణీ ,నిరుపేదలకు వైద్య ఖర్చులు ,చదువుల నిమిత్తం సహాయం ,ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా ఈ ఫౌండేషన్ సేవలు నిలుపుటం అభినందనీయమన్నారు. అదేవిధంగా బంకాపురం గ్రామానికి చెందిన బాలికలు నిడమనూరు మోడల్ స్కూల్లో పది ఫలితాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన బండారు పూజిత, హైస్కూల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన బూడిద కీర్తన, గురుకుల కళాశాలలో చదివి సెకండ్ ఇయర్ లో 980 మార్కులు సాధించిన బుషి పావనీ లకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున భవిష్యత్తు చదువుల నిమిత్తం నగదు ప్రోత్సహం అందజేయడం జరిగింది. మజ్జిగ పంపిణీ చేసిన వికలాంగునికి ఉపాధి చూపి అతనికి పారితోషికం అందజేశారు. అనంతరం మజ్జిగ పంపిణీ దాతలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, ఫౌండేషన్ కార్యదర్శి గుండం రాజు వెంకటేశ్వరరావు , గుండా లింగయ్య, బండారు రామయ్య, సత్యనారాయణ ,తదితరులు, పాల్గొన్నారు.

# తొలగించిన ఏపి కి చెందిన 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల్లో చేర్చొద్దు...!

– బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ కు చెందిన తొలగింపు జాబితాలో ఉన్న 26 బిసి కులాలను, తిరిగి తెలంగాణ బీసీ కులాల జాబితాలో చేర్చవద్దంటూ డిమాండ్ చేశారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్. శనివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 138 బీసీ కులాలు ఉండేవి.తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత తెలంగాణ ప్రాంతంలో లేనివిగా భావించిన 26 బీసీ కులాలను గత తెరాస ప్రభుత్వం తొలగించిందన్నారు. కాగా ఆ తొలగించిన బీసీ కులాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ ఏ ఏ జాబితాలో నుంచి తొలగించారో అదే జాబితాలో చేర్చమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ నాయకులు, అక్కడి బీసీ కులాల ప్రతినిధులు ప్రభుత్వం ద్వారా అడగడం,ఆ వెంటనే బీసీ కమీషన్ పబ్లిక్ హియరింగ్‌కు పిలవడం అంటేనే తెలంగాణ బీసీలకు ద్రోహం తలపెట్టినట్లేనని అన్నారు. అభివృద్ధి చెందిన ఆంధ్ర బీసీ కులాలను తెలంగాణ బీసీ జాబితాలో కలపడం వల్ల తెలంగాణలోని పీడిత కులాల వారు అన్యాయం కుగురవుతారన్నారు.గతంలో తెలంగాణలో ఉన్నటువంటి బీసీకులాలు సామాజిక,ఆర్థిక,రాజకీయ, సాంస్కృతికంగా వెనుకబాటు తనానికి గురైన పరిస్థితి ఉంది. ఒకవేళ ఆ కులాల్ని ఇక్కడ చేర్చినట్లైతే ఇక్కడి బీసీ కులాల అభివృద్ధికి విఘాతం కలిగించే వాళ్లవుతారన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం అన్ని రకాలుగాఆలోచించాలన్నారు.

## ఎస్సీ బాలుర గురుకులంలో స్టాఫ్ నర్స్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

– ప్రిన్సిపాల్ కృష్ణా నాయక్



**మిర్యాలగూడ, జూన్ 14,( ప్రజాజ్యోతి ):ooooo** పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర ( జూనియర్ కాలేజ్ ) గురుకులంలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ తెలిపారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ చేసిన వాళ్ళు ఈ పోస్ట్ కు అర్హులని అన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు నేరుగా పట్టణంలోని ఖలీల్ దాబా వద్ద ఉన్న గురుకుల కాలేజీలో సంప్రదించాలని కోరారు.

## రైతు భరోసా దరఖాస్తు స్వీకరణ



**గరిడేపల్లి,జూన్ 14(ప్రజా జ్యోతి):** రైతు భరోసా కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ తెలిపారు.కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు వానాకాలం 2025 సీజన్ కు రైతు భరోసా కోసం 2025 జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.ఇప్పటికే రైతు భరోసా పొందుతున్న రైతులు బ్యాంకు ఖాతాలు మార్చుకోవాలను కుంటే వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తుదారు లు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ లను అందజేయాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మూడవ వార్షికోత్సవం.



**రామన్నపేట జూన్ 14 ప్రజా జ్యోతి.** రామన్నపేట అయ్యప్ప స్వామి దేవాలయం నందు మూడవ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఘనంగా హెూమం ,గణపతి పూజ ,అయ్యప్ప అభిషేకం తదుపరి ,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భైరవేణి లక్ష్మణ్, ఆలయ పూజారి మట్టం శశిధర్, జల శేఖర్ రెడ్డి, మూట గోపాల్ ,జిల్లా వెంకటేశ్వర్లు, బాకూరి మల్లికార్జున్, బాకూరి శివ ,కడారు మల్లేష్, బాలగోని శివ, బాలగోని రామ్ ,ఆర్ శివరాజ్, నూకల రమేష్, గోగు ప్రవీణ్, పల్లె విజయ్, గంగాపురం నవీన్, బాబు చారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు.

# రోడ్లపై పారుతున్న మురుగు నీరు





## ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### - సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన

**మిర్యాలగూడ, జూన్ 14,(ప్రజాజ్యోతి):** ప్రధాన మురికి కాలువ డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్లపై రావడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ . శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా రోడ్లపై ఆధ్వర్యంలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్ల నీరు డ్రైనేజీ ద్వారా ప్రధాన మురికి కాలువలో కలిపారని డ్రైనేజీ నిండిపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వచ్చి చేరుతుందన్నారు. గత వారం రోజులుగా రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి మురికి నీరు రోడ్డు వెంట శరత్ బాబు హాస్పిటల్ వరకు వెళుతుందని,రోడ్డు కిరువైపులా మురికి కాలువలాగాదర్శనమిస్తున్నాయని ఆరోపించారు. అటుగా వచ్చి వెళ్లే పాదాచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడు తున్నారన్నారు. వాహనాలు వచ్చి వెళ్లే సమయంలో మురికి నీరు పాదాచారులపై పడుతుందన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి డ్రైనేజీని శుభ్రపరిచి రోడ్లపై నీరు ప్రవహించకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రేమిడాల పరుశు రాములు, అయూబ్, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు తేలు కుంట్ల పాపిరెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి కేంద్రం చేస్తున్న కృషి మరువలేనిది

### మాజి పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్



**అనంతగిరి, జూన్, 14( ప్రజా జ్యోతి )** గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదని మాజి పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారం నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగోలండా గ్రామంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి, కోదాడ నియోజకవర్గ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బాణోతు అనుషా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత్ కార్యక్రమానిక హజరై మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి 11 సంవత్సరాల పాటు దేశ ప్రజల అదృష్టంగా భావించాలన్నారు. గిరిజనులకు సమ్మక్క సారక్క యూనివర్సిటీతో పాటు అనేక జాతియా విప్లవాత్మకమైన మార్పులు ఆర్టికిల్ 370 రద్దు, ఆపరేషన్ సింధూర్, పిఓకే స్వాధీన పరుకునేందుకు సంసిద్ధం కావడం వంటి ఆసాధారణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాక రైతుల మద్దతు ధర, దేశాన్ని అన్ని రంగాలలో ముందుండేలా ప్రోత్సాహించడం, దేశవిదేశాల దౌత్య సంభందాలు మెరుగుపరచడం కేవలం నరేద్రమోడి కే చెల్లుబాటు అయ్యిందని వ్యాఖ్యానించారు. కాంగ్రేస్ పార్టీ గిరిజనులకు చేస్తున్న మోసం చేస్తుందని, ఆ మోసాన్ని గిరిజనులు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, రాష్ట్ర నాయకురాలు కవితా రెడ్డి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ సంతోష్ నాయక్. అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, బిజేపి మండల పార్టీ అధ్యకులు చింతకుంట సతీష్, బోలిశెట్టి కృషయ్య, యశ్వంత్, ఓరుగంటి కిట్టు, బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


# పెండింగ్ వేతనాలు విడుదల హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగులు



**నడిగూడెం, జూన్ 14 ,ప్రజా జ్యోతి:** ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో అవుట్ సోర్సింగ్ పద్ధతి లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగుల కు మూడు నెలలు గా జీతాలు రాక కుటుంబ పోషణ కష్టం గా మారుతున్న సమయం లో శనివారం ఉద్యోగులకు ప్రభుత్వం మూడు నెల ల జీతాలు విడుదల చేయడం తో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరా ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తేజ ఏజెన్సీ ఆధ్వర్యంలో పెండింగ్ జీతాల విడుదల కు కృషి చేసిన కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ కృష్ణ ను నడిగూడెం మండల కేంద్రం లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో వీరబాబు, లక్ష్మి నారాయణ, యాకుబ్ పాషా, మందుల గోపి, భార్గవ్, మైసూర్, రాకేష్, శేఖర్,సాయి, వినోద్, గణేష్ తదితరులు ఉన్నారు.

# రాజీమార్గంతో సమస్యలు సత్వర పరిష్కారం

### : జడ్జి చండీస్వరి దేవి



**యాదగిరిగుట్ట ,జూన్ 14 (ప్రజా జ్యోతి)** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం యాదాద్రి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మిస్టేక్ జడ్జి కె, చండీశ్వర్ దేవి అధ్వర్యంలో నిర్వహించారు, జడ్జి కే. చండీశ్వరి దేవి మాట్లాడుతూ రాజీమార్గంతో సమస్యల సత్వర పరిష్కారం అవుతాయని అన్నారు . పెండింగులో ఉన్న అనేక కేసులు పరిష్కారమయ్యాయని అన్నారు . ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, ఏసిపి శ్రీనివాసరావు, సిఐ మాదాసు శంకర్ గౌడ్, భాస్కర్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్, యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్, ఉపాధ్యక్షులు పెంట రమేష్, ప్రధాన కార్యదర్శి ఐరేని కృష్ణ, కోశాధికారి గణేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రేణుక, సంతోష, నవిత, కనకరాజు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# 03, 04, రాజాపేట...... దరఖాస్తు చేసుకున్న మెహరున్నీశా .

### నమిల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అక్రమాలు



**రాజపేట జూన్ 14 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలంలోని నమిల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారం రచ్చకేక్కింది. శనివారం మైనారిటీ వర్గానికి చెందిన మహారున్నీశా ఇంద్రమ్మ ఇల్లు మంజూరి కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసింది. అతి పేదరికంలో ఉంటూ కూలిపోయిన ఇంట్లో నివాసం ఉంటున్న తనకు అధికారులు నాయకుల చుట్టూ తిరిగినప్పటికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయలేదన్నారు. కాగా నమిల గ్రామంలో 20 ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాగా ఐదుగురు అనర్హులను ఎంపిక చేశారు. పంచాయతీరాజ్ ఏఈ, ఎంపీఓ కిషన్ బృందం 2 విడుదలగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక వడపోత కార్యక్రమంలో పాల్గొని అర్హులకే ఇచ్చినట్లు ప్రకటించి, అనర్హులకు ఇండ్ల మంజూరు చేసి అవసరమైన వారిని వదిలిపెట్టారు. ఈ విషయం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నమిల ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితాలో ఇందిరమ్మ కమిటీ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు స్పష్టమవుతుంది. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకోకపోతే పేద ప్రజల నుండి రాబోయే రోజులలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

# మైనరే కానీ.... కన్నేశాడంటే బైక్ ఖతమే...!

**అంతర్రాష్ట్ర బైక్ దొంగ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**ఐదు బైకులు స్వాధీనం**




**మిర్యాలగూడ, జూన్ 14,(ప్రజాజ్యోతి):** అతడు చూసేందుకు మైనర్ బాలుడే కానీ.. అంతర్రాష్ట్ర బైక్ దొంగగా మారాడు. పలు రాష్ట్రాలలో ఖరీదైన బైకులను చకచక్ కింద కొట్టేయడం లో నేర్పరి అయ్యాడు. ఇప్పటికే పలుమార్లు జైలుకెళ్ళినప్పటికీ, తన బుద్ధి మార్చుకోకుండా బైక్ దొంగతనాలే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అలాంటి అంతర్రాష్ట్ర బాల నేరస్తుడిని శనివారం వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఖరీదైన ఐదు బైకులను స్వాధీనం చేసుకున్నారు. డి.ఎస్.పి కే రాజశేఖర్ రాజు శనివారం కేసు వివరాలను వెల్లడించారు. శనివారం నాడు పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పల్సర్ బైక్ పై వస్తూ మైనర్ బాలుడు పట్టుబడ్డాడు. బండి పత్రాలు అడుగగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అనుమానంతో తమదైన స్టైల్ లో విచారణ చేపట్టగా, పాత నేరస్తుడిగా, అంతర్రాష్ట్ర బైకుల దొంగగా గుర్తించారు. గతంలో హైదరాబాదులోని పలు ప్రాంతాలతో పాటు, ఆంధ్రప్రదేశ్లోని పెనుగంచిప్రోలు బైకులు అపహరించడంతో పట్టుకున్న పోలీసులు అతడిని జువైనల్ కోర్టు కు హాజరు పరిచే సమయంలో, తెలివిగా తప్పించుకున్నాడు. అక్కడి నుండి కర్ణాటక బెంగళూరు వెళ్లి అక్కడే ఉంటూ తన దొంగతనాలను యధావిధిగా కొనసాగిస్తున్నాడు. ఖరీదైన బైకులను చాకచక్యంగా కొట్టేస్తూ, జల్సాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మిర్యాలగూడ ఎస్సీ గురుకుల కాలేజీలో విద్యార్థి నందిపాటి తరుణ్ బైక్ ను కాలేజీ బయట ఉండగా గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును చేదించినట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్టౌన్ సిఐ మోతీరామ్, ఎస్సై బి శ్రీనివాస్, కానిస్టేబుల్ ఎన్ శ్రీను, వీరబాబు, రాజు ప్రసాద్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ సాంస్కృతిక కళా జాతర పోస్టర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ,జూన్ 14, (ప్రజాజ్యోతి):**జూలై 5న మిర్యాలగూడలోని కళాభారతిలో నిర్వహించే తెలంగాణ సాంస్కృతిక కళాజాతర పోస్టర్ ని శనివారం స్థానిక మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర కళాకారులను అన్ని విధాలుగాఆదుకుంటుందని తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకరేకంటి కిరణ్ మాట్లాడుతూ జూలై 5 తేదిన మిర్యాలగూడ లోని కళాభారతి లో నిర్వహించే కళా జాతరకు రాష్ట్రవ్యాప్తంగా కవులు కళాకారులు ఏపూరి సోమన్న,నల్లగొండ నరసన్న,దరువు అంజన్న, అనువోజు వెంకటేశం మొదలగు కళాకారులు పెద్ద మొత్తంలో హాజరవుతారన్నారు. తెలంగాణ జానపద కళలను రక్షించుకోవడంలో భాగంగా తెలంగాణ సంస్కృతిసాంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కళా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారం మల్లేష్ యాదవ్, కందుకూరిసుదర్శన్,ఆదిమల్ల యల్లయ్య, రెమడాల శ్రీనివాస్,ఎస్. సత్యనారాయణ, నకిరేకంటి వేణు,నల్ల శ్రీనివాస్, కందుల సైదులు, గద్దల నగేష్,యల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి





**హాలియా,జూన్14(ప్రజా జ్యోతి) :** ఒకప్పుడు చేతినిండా పనితో గడిపిన స్వర్ణకారుల నేడు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నల్లగొండ జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు రాచకొండ గిరి అన్నారు.శనివారం హాలియా పట్టణ ఉద్యోగుల విశ్రాంత భవనంలో జిల్లా స్వర్ణకారుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లాలోని పలు మండలాలు గ్రామాల స్వర్ణకారులు హాజరయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విచ్చేసి మాట్లాడుతూ కార్పొరేట్ జ్యూయలరీస్ ఏర్పాటుతో మండల జిల్లా కేంద్రాల్లో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న స్వర్ణకారుల జీవితం అగమ్య గోచరంగా మారి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసిన విశ్వబ్రాహ్మణులు కొత్త రాష్ట్రంలో తమ బతుకులు బాగుపడడం లేదని వాపోయారు.రెడీమేడ్ ఆభరణాలు,ప్రైవేట్ రంగ సంస్థలు, జువెలరీ దుకాణాలు ఏర్పాటు చేయడంతో వ్యాపారం తగ్గి స్వర్ణకారుల బతుకులు ఛిద్రమైపోతున్నాయన్నారు.ఉపాధి కరువై స్వర్ణకారులు దినసరి కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వర్ణకారుల స్థితిగతులపై ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోవర్ధన చారి,కోశాధికారి కటకం రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ విఠలాచారి,రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కుల చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు కూరెళ్ళ మదనాచారి,జిల్లా ముఖ్య సలహాదారులు కన్నెకంటి సత్యనారాయణ చారి,హాలియా పట్టణ అధ్యక్షుడు కటకం మురళి చారి,ప్రధాన కార్యదర్శి వల్లెం ప్రశాంత్ రెడ్డి,కోశాధికారి వంగాల శివకుమార్,పట్టణ ఉపాధ్యక్షులు మద్దోజు బ్రహ్మాచారి,జిల్లా ఉపాధ్యక్షుడు కటకం శంభాయ చారి,జిల్లా సహాయ కార్యదర్శి గుండా రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల విద్యాధికారి ప్రభాకర్**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి)** క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వము ఈ నెల 16 నుంచి 19 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తోందని మండల విద్యాధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గొనడానికి 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన వారే ఉండాలి. అలాగే మూడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఈనెల 17.6.2025న ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పోచంపల్లి యందు ఈ క్రీడలను ప్రారంభిస్తున్నాం. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల బోనోఫైడ్, మూడు పాస్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలి. ఎట్టిపరిస్థితుల్లోనూ అనారోగ్యంగా ఉన్న వారు ఈ పోటీలో పాల్గొనకూడదు. నిర్వహించే క్రీడలు 1) 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్ 2) స్టాండింగ్ బ్రాడ్ జంప్ 3) 800 మీటర్ల రన్నింగ్ 4) 6 ఐ 10 మీటర్ షటిల్ రన్ 5) వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ అండ్ మెడికల్ టెస్ట్ ఈ పరీక్షల్లో నెగ్గిన వారికి జిల్లా స్థాయిలో నిర్వహించు పోటీల్లో పాల్గొంటారు. ఈ పోటీలో పాల్గొనువారు ముందుగా ఆన్లైన్ నందు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 15.06.2025 కావున ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాజీ పడితే...ఇద్దరు గెలుస్తారు...!

**పెండింగ్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలి**

**అదనపు జిల్లా జడ్జి వేణు**

**214 కేసుల పరిష్కారం**




**మిర్యాలగూడ, జూన్ 14, ( ప్రజాజ్యోతి ):-** దీర్ఘకాలికంగా న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను రాజీ మార్గంద్వారాపరిష్కరించుకోవాలని, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభిస్తూ ఆర్థిక, మానసిక వ్యయ ప్రయాసలు తగ్గించుకునేందుకు ఇరు పక్షాలు రాజీ పడి కేసులనుపరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో పరిష్కారం అనంతరం ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని ఇదే తుది తీర్పు అని ఆయన తెలిపారు. కేసుల్లో ఉన్న ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగంచేసుకోవాలని, ప్రశాంతంగా జీవనం గడపాలని కోరారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయమూర్తి వేణు, సబ్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ లు లోక్ అదాలత్ నిర్వహించి 214 సివిల్, క్రిమినల్, పిఎల్సి, బ్యాంకు కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కె.రాజశేఖరరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, ఎపిపి సుధాకర్, న్యాయవాదులు రాంబాబు, ఎండి. ఇబ్రహీం, కొంక వెంకన్న, ఆర్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకుల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**కరెంటోళ్ళ వేధింపులు ఆపాలి**

**రజకుల సమస్యలపై 17న ఇందిరాపార్క్ ముందు జరిగే మహాధర్నా జయప్రదం చేయండి.**



**రామన్నపేట జూన్ 14 ప్రజా జ్యోతి** రజక వృత్తిదారుల ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ కరెంట్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ళ వేధింపులు ఆపలని రజాకాల సమస్యలు పరిష్కారంకై 17 న జరిగే ఇందిరా పార్కు ముందు ధర్నాకు రజకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవనగంటి స్వామి, మండల అధ్యక్షుడు కొండూరి శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక రహదారి భవనం ముందు మండల రజక వృత్తిదారుల సంఘం మండల నాయకులతో కలసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా రజక వృత్తిదారులకు జి.వొ 2ప్రకారం 250యూనిట్లు ఉచిత కరెంటు పథకంతో కనెక్షన్ ఇచ్చి విద్యుత్ శాఖకు ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవటంతో కరెంటోళ్ళు రజక వృత్తిదారులను వేధింపులకు గురించేస్తున్నారన్నారు. కొన్ని చోట్ల తీగలు కట్ చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో మోడరన్ దొబీ ఘాట్ నిర్మించి పెండింగ్లో ఉన్న రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని జరిగే మహా ధర్నాకు మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వృత్తి సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొన్న ఉప్పలయ్య, బోనగిరి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు అక్కెనపల్లి లింగయ్య, మంద్ర మల్లేష్, భూపాల్, గోలి స్వామి, భాతారాజు దుర్గయ్య, నెమనంది అంజయ్య, దావనూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డును పొందవచ్చును



**తుర్కపల్లి మండలం, జూన్ 14(ప్రజా జ్యోతి)** ఎవ్వరికి ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డు పొందవచ్చునని తహసిల్దార్ జి. దేశ్యా నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఇస్తున్న రేషన్ కార్డుల కోసం ఎవ్వరికీ ఒక్క రూపాయి ఇవ్వకుండా రేషన్ కార్డు పొందవచ్చునని, రేషన్ కార్డులో పేరు లేకుంటే మీ కుటుంబ సభ్యులకు కార్డులో చేరడానికి, ప్రత్యేక కార్డు కావాలంటే మీరు గతంలో ఉన్న కార్డు నుండి తొలగించుకొనుటకు మీసేవ ద్వారా అప్లై చేసుకుంటే చాలు మూడు రోజుల్లో రేషన్ కార్డు వస్తుందని అన్నారు. ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, పాల్గొన్నారు

# నా రూటు.. సపరేటు...

-మొదటిపేజీ తరువాయి



అందిన కాడికి నిధులు కాజేయాలా... కానీ గీ ఎమ్మెల్యే ఏంది నియోజకవర్గం అభివృద్ధి అంటాడు... పేదల సంక్షేమం అంటాడు... బడులుబా గుండాలం టాడు.. పేదలకు వైద్యం అందాలంటాడు... ఏదేమైనా ఇలాంటి ఎమ్మెల్యే ఉండాలా... పది కాలాలు సల్లంగా..! అంటున్నారు నియోజకవర్గం ప్రజలు... నా రూటు.. సపరేటు అంటున్న ఎమ్మెల్యే మరెవరో కాదు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). శనివారం తెల్లవారుజామున మున్సిపాలిటీకి చేరుకొని పారిశుద్ధ్య కార్మికులను కలుసుకున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తానూ కాఖీ బట్టలు ధరించి, కార్మికులతో కలిసి వాడవాడల తిరిగి పరిశీలించారు. స్వయంగా చెత్త వాహనం నడుపుతూ గాంధీనగర్ ఇల్లుల్లిళ్ళు తిరిగి చెత్త సేకరించారు. అనంతరం పట్టణంలోని గణేష్ మార్కెట్ తో పాటు పలువాడల్లో కాలినడకన వెళ్లి పరిశీలించారు. మురికి కాలువలు శుభ్రం చేశారు. కార్మికులతో పాటు టీ స్టాల్ వద్ద టీ తాగుతూ తాను ఎమ్మెల్యే అన్న సంగతే మరిచిపోయి వారితోమమేకమైపోయారు. ఎమ్మెల్యే తీరుకు ముగ్ధులైపోయారు. అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర పట్టణంగా మిర్యాలగూడను తీర్చేదిద్దేందుకు తనతో పాటు అందరూ కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో బాధ్యతగా పని చేయలేము అనుకున్న వారు విధులనుండి తప్పుకోవాలన్నారు. బాధ్యతగా పనిచేసే కార్మికులకు ఎప్పుడు తాను అండగా ఉంటానని, కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సామాజిక కార్యకర్తగా ప్రస్తావన మొదలుపెట్టి ప్రజల ఆదరణతో అత్యంత మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మొదటినుండి తన నిరాడంబరతను కొనసాగిస్తున్నాడు. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిగెలుపొందారు.అందరిలా కాకుండా..అందరికీ భిన్నంగా సదాసీదాగా ఉంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. గతంలోనూ పలు సందర్భా లలో ప్రజలు,కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నేల మీద కూర్చొని భోజనం చేస్తూ పట్టణ పరిశు భ్రత,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.కాలినడకన ఆర్టీసీ బస్టాండ్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు.అలాగే తాను ఎమ్మెల్యేగా గెలవగానే ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్స్ ను తనిఖీలు చేసి నాణ్యమైనవైద్యం,ఆహారం అందేలా చర్యలు తీసుకున్నారు.ఇలా అందరికీ భిన్నంగా సాదాసీదాగా వ్యవహరిస్తున్న ఈ ఎమ్మెల్యేను చూసిన వారు ఆయన రూటే సపరేటు అంటున్నారు..హర్షిస్తున్నారు.

## రామన్నపేట కోర్టులో 382 కేసులు పరిష్కారం

**లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు**



**రామన్నపేట, జూన్ 14 ప్రజా జ్యోతి** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 382 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు కలిసి కోర్టు హల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 295, ప్రీ లిటికేషన్ కేసులు 02, ఎక్సైజ్ కేసులు 24, ఇతర కేసులు 85 కేసులు పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో అక్రమంగా నిలువ చేసిన 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**మిర్యాలగూడ రూరల్, జూన్ 14,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిలువచేసిన సుమారు 20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం ను శనివారం పట్టుకున్నట్లు సమాచారం. మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో స్టింగ్ ఆపరేషన్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసినీయ సమాచారం. అక్రమ దందాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తున్నప్పటికీ, కొందరు దళారులు గతంలో కంటే రెండింతల రేటు అదనంగా చెల్లించి లబ్ధిదారులను మభ్యపెట్టి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గూడూరులోని ఓ ఇంటిలో అక్రమంగా బియ్యం నిల్వ చేస్తున్నారన్న సమాచారంతో రూరల్ సిబ్బందితోపాటు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై రూరల్ పోలీసులను వివరాలు అడిగేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

# బీసీల పాలన తోటే అభివృద్ధి సాధ్యం



బీసీ రాజ్యాధికారం సాధించాలి
బీసీలు రాజకీయ పార్టీలు స్థాపించాలి
మాజీ ఐఏఎస్ టీ చిరంజీవులు
బీసీలు రాజకీయాలు నేర్వాలి
మాజీ ఐపీఎస్ పూర్ణచందర్ రావు
చైతన్యంతో ముందుకు వెళ్లాలి
డాక్టర్ చెరుకు సుధాకర్
నల్గొండ జిల్లా బీసీ సదస్సులో
ప్రముఖుల పిలుపు



**నలగొండ జూన్ 14 ( ప్రజా జ్యోతి )** భారతదేశంలోని మిగతా రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని బీసీలు రాజకీయ పార్టీలు స్థాపించి రాజ్యాధికారంలోకి రావాలని, రాజ్యాధికారమే నిజమైన ఆత్మగౌరవమని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ కలెక్టర్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు పిలుపునిచ్చారు. శనివారం బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నల్గొండ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో గల టీఎన్జీవో భవన్ లో శ్రీకాంతాచారి ప్రాంగణం లో ' విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు 'అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సు కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీహార్ లో బీసీలైన యాదవులు కురుమలు రాజకీయ పార్టీలు స్థాపించి, తమిళనాడులో డీఎంకే ,ఉత్తరప్రదేశ్ లో సమాజ్వాది పార్టీ ద్వారా బీసీలు స్థాపించి రాజ్యాధికారం సాధించారని ఆయన చెప్పారు తమిళనాడులో బీసీలు చెందిందని తలసరి ఆదాయం అందరికీ సమానంగా పెరిగిందని తెలిపారు బీహార్లు జనతదళ్ ఆర్జేడీలు సుదీర్ఘంగా పరిపాలిస్తూ బీసీల ఆత్మగౌరవ బహుట ఎగురవేస్తున్నారని చెప్పారు. ఒక్క తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలో తప్ప బీసీలు అన్నిచోట్ల అధికారంలో కొనసాగాలని ఆయన విపులంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు తెలంగాణలో సాయుధ రైతాంగ పోరాటం నక్సల్ బరి పోరాటం తెలంగాణ ఉద్యమం జల్ జంగల్ జమీన్ పేరిట జరిగిన ఆదివాస ఉద్యమాలు జరిగాయని ఇకముందు బీసీ ఉద్యమం ఒక్కటే జరగాల్సి ఉందని ఆయన హితవు చెప్పారు. వెస్ట్ బెంగాల్లో బ్రాహ్మణుల పరిపాలన వల్ల ఆ రాష్ట్రంలో ఇప్పటివరకు అభివృద్ధి సాధించలేదని గుర్తు చేశారు. బ్రిటిష్ వారు పరిపాలించిన కాలంలో మనకు సమానత్వం సంప్రదాత్రత్వం పరిచయం చేసినప్పటికీ ఆత్మగౌరవం కోసం స్వపరిపాలన కోరుకున్నామని సందర్భంగా గుర్తు చేశారు. అగ్రకులాలు చేసే ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ బీసీల ఆత్మ అభిమాన ఉద్యమంలో వెనుకబడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జనాభా ఉన్న రెడ్లు వెలమలు కమ్మల నుంచి అధిక శాతం ఎమ్మెల్యేలు ఎన్నికవుతున్నారని అధిక జనాభా ఉన్న బీసీల నుంచి తక్కువ శాతం ఎమ్మెల్యేలు ఎన్నికవుతున్నారని లెక్కలతో సహా వివరించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు పోవాలని లేని పక్షంలో ఎన్నికల్లో యావత్ తెలంగాణ బీసీలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని చెప్పారు. ప్రజా ఉద్యమం ముందు ఎంతటి కఠినమైన సర్కార్ అయినా మెడలు వంచాల్సిందేనని తెలంగాణలో బీసీలు పోరాటం చేసి కుల గణన సాధించుకున్నారని అదే విధంగా 42 రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. బీసీలు రాజకీయ పరిజ్ఞానం పెంచుకొని రాజకీయ పార్టీల ద్వారా రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో తమిళనాడు పెరియార్ తరహా బిసి పోరాటాలు చేస్తామని చెప్పారు. బీసీలు రాజ్యాధికార పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు మాజీ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ.. బీసీలు ఉద్యమ చైతన్య తో దూసుకెళ్లాలని పోరాటాలు మరింత విస్తరింప చేయాలని సూచించారు. ప్రముఖ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ బీసీలు చైతన్యవంతం కావాలని బీసీలు చైతన్యవంతమవుతూ రాజకీయ పోరాటాలు విస్తరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత బీసీ ఇంటలెక్చన్స్ ఫోరం కోర్ కమిటీ సభ్యులు పాలకూరి అశోక్ గౌడ్ వహించగా ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు చామకూర రాజు, కెవి గౌడ్, చెన్నా శ్రీకాంత్ కొండల్ గౌడ్ అవ్వరు వేణులతో పాటు నల్గొండ జిల్లాకు సంబంధించిన ఉద్యోగ సంఘాల నేతలు పరశురాం యాదవ్, సమీర్ కుమార్, నకిరెకంటి కాశయ్య, పందుల సైదులు, రామరాజు, రాఘవేంద్ర కళాశాల శంకర్ గౌడ్, మల్లయ్య ముదిరాజ్, తాండ కృష్ణ కౌండిన్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్ష లు చక్ర హరి రామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ,నల్ల సోమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

-గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి



**హుజూర్ నగర్ జూన్ 14 (ప్రజా జ్యోతి)** గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి అన్నారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్లో హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన , పదవ తరగతి ,ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ గౌడ విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ గౌడ పెద్దలు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ,కాంపాటి రాధాకృష్ణ , తుమ్మల శ్రీనివాస్ గౌడ్ మొక్కరమేష్ గౌడ్, పెండెం రాంబాబు గౌడ్, వెలుగూరి కిరణ్ గౌడ్, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్, మైసయ్య గౌడ్,సత్యనారాయణ గౌడ్, యరగని శ్రీనివాస్ గౌడ్, యరగని సత్యనారాయణ గౌడ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి రూ.10000/- ఆర్థిక సహాయం

అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట, జూన్ 14 ప్రజా జ్యోతి** మండలంలోని నీర్నెంల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుర్వి స్వామి(వాటర్ ప్లాంట్) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించి అనంతర రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ, మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్, మాజీ వార్డ్ నెంబర్ నాగటి మహేష్, యువజన నాయకులు సుర్వి శివ కుమార్, చిప్పలపల్లి రామచంద్రం, బెల్లం సత్తయ్య, ముత్యాల శివ, చల్లా ఆనంద్, చల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన 5000 రూపాయల

ఆర్థిక సహాయం అందించిన ఇంద్రపాలనగరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్



**రామన్నపేట బీజూన్ 14 ప్రజా జ్యోతి** రామన్నపేట మండలం ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన గర్దాస్ సత్తయ్య( పద్మశాలి) గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించడం జరిగింది మృతుని కుటుంబానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఇంద్రపాలనగరం యువ నాయకులు గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రాస వెంకటేశం గర్దాసు కర్ణాకర్ రవ్వ నరసింహ సింగన బోయిన దశరథ సింగన బోయిన పగడాల మాంటి లింగస్వామి మల్లేశం వెంకటేశం సత్యనారాయణ గొల్లపల్లి యాదయ్య గర్దాసు శ్రీకాంత్మ హేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే వారికే సమాజంలో గుర్తింపు.



**మునగాల జూన్ 14 (ప్రజా జ్యోతి):**-అంకిత భావంతో పనిచేసే వారికే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పోస్టల్ డిపార్ట్మెంట్ ఎస్పీఎం దయాకర్ అన్నారు. పోస్టల్ శాఖ లో గత 45 సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేసి నేడు పదవీవిరమణ పొందిన నాగార్జునవు బ్రహ్మచారిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరూ తమ వృత్తిని అంకిత భావంతో పని చేసి ప్రతి ఉద్యోగులు ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంవో అశోక్, బీపీఎంలు వెంకట రెడ్డి, హరి, సందీప్, దివ్య, మోతిలాల్, సనీల్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల వైపు నాయకుల చూపులు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 14, (ప్రజాజ్యోతి)**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో రానున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజలలో చర్చలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి 18 నెలలు కావస్తున్నా గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి, సింగిల్ విండో ఎన్నికలను నిర్వహించకుండా అదిగో ఇదిగో అంటూ తాత్సారం చేస్తూ వచ్చింది. అనేక నెలలుగా స్థానిక సంస్థల కోసం పోటీ చేయాలనుకునే రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, ప్రజలు ఎదురు చూపులకే పరిమితమయ్యారు. రాష్ట్ర మంత్రి సీతక్క స్థానిక ఎన్నికలపై చేసిన ప్రకటనతో గ్రామాలలో ఎన్నికలు, పార్టీల మధ్య పొత్తులు చర్చలు ప్రారంభమయ్యాయి. మునుగోడు నియోజకవర్గంలో గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, గ్రామ పంచాయతీలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్నది. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన మెజారిటీ ఓటర్లు ప్రభుత్వ పనితీరుతో నేడు తమ స్వరాన్ని మార్చుకున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తే మెజార్టీ స్థానాలను గెలుపొందే అవకాశాలు ఎక్కువగా ఉండేవనే చర్చ జరుగుతున్నది. కానీ 18 నెలల వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకుండా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ రావడంతో ప్రజల వైఖరిలో మార్పు వచ్చినట్లుగా ప్రచారం జరుగుతున్నది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ మోసం చేసిందనే భావన ఆయన అభిమానుల్లో, కాంగ్రెస్ కార్యకర్తలలో, ప్రజలలో నెలకొని ఉన్నది. దీనికి తోడు మునుగోడు నియోజకవర్గం నుంచి టిపిసిసి కమిటీలో, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులలో ఎవరికి అవకాశం ఇవ్వకపోవడం కూడా కాంగ్రెస్ నాయకులను కొంత నిరాశకు గురి చేస్తున్నది. ఈ రెండు ప్రభావాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో స్పష్టంగా ప్రభుత్వ వ్యతిరేకతకు దోహదం చేస్తుందని ప్రచారం జరుగుతున్నది. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కొన్ని వైఫల్యాలు చోటు చేసుకోవడం తో ప్రజలలోను కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేక భావన ఏర్పడుతూ వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రజల నుంచి వస్తున్న కాంగ్రెస్ వ్యతిరేక భావన అవకాశాన్ని రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీలు సద్వినియోగం చేసుకునే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే కల్పించినట్లుగా ప్రచారం జరుగుతున్నది. ప్రధానంగా రైతుల రుణమాఫీ రెండు లక్షలు ఆపైన ఉన్నవారికి మాఫీ కాకపోవడం, రైతు బంధు నాలుగు ఎకరాల లోపే ఇవ్వడం, దానిని కూడా సకాలంలో రైతుల ఖాతాలలో జమ చేయకపోవడం తీవ్ర నష్టాన్ని చేకూర్చే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. గ్రామపంచాయతీలలో అభివృద్ధి చేసిన మాజీ సర్పంచులకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకపోవడం, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శుల పై భారం పడడం, భూ సమస్యలు పరిష్కరించకపోవడం, గ్రామాలలో నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు జరగకపోవడం వంటివి నిత్యం ప్రజలలో చర్చలు సాగుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే మరో మారు మాఫీ అయిన రైతులకే లక్ష రూపాయల వరకు మాఫీ చేయడం తో కొందరు రైతులకు రెండు లక్షల వరకు లబ్ధి చేకూరినట్లు అయింది. రెండు ప్రభుత్వాలలోనూ రుణమాఫీ కానీ రైతులు అనేకమంది రుణమాఫీ కోసం నిరీక్షిస్తున్నారు. వీటితోపాటు ప్రభుత్వం ఇచ్చిన పలు హామీలను నెరవేర్చడంలో సఫలం కాలేకపోయిందని ప్రతిపక్షాల మాటలను ప్రజలు విశ్వసిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. పలు కారణాలను చర్చించుకుంటున్న ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పై కొంత వ్యతిరేకత పెరుగుతున్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. ఈ సమయంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తే మెజారిటీ ఫలితాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలలో చర్చలు జరుగుతున్నాయి.

**రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడం**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడం కూడా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలలో ప్రభుత్వంపై నైరాశ్యం ఏర్పడినట్లుగా తెలుస్తున్నది. ఈ ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై రాజగోపాల్ రెడ్డి అభిమానులలో కొంత వ్యతిరేకత ఏర్పడిందని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు. దీని ప్రభావంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉందని తెలుస్తుంది.

**టిపీసీసీ కమిటీ నామినేటెడ్ పదవుల ప్రభావం**

ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన రాష్ట్ర కమిటీని ప్రకటించింది. అందులో మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఎవరికీ కూడా రాష్ట్రస్థాయి పదవులు దక్కలేదు. గతంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చల్లమల్ల కృష్ణారెడ్డి, పున్న కైలాస్ నేతలు పనిచేసేవారు. ఈ దఫాలో వారికి కానీ, ఇతరులు ఎవరికి కూడా రాష్ట్ర కమిటీ లో నియోజకవర్గంలో నుంచి స్థానం దక్కలేదు. రాష్ట్ర నామినేటెడ్ పదవులలోనూ నియోజకవర్గం నుంచి ఏ ఒక్క నాయకునికి అవకాశం లభించలేదు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసినా పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు దక్కకపోవడం కూడా నాయకులు కార్యకర్తలలో కొంత నిరుత్సాహం నెలకొని ఉన్నది. ఈ ప్రభావం కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత ప్రభుత్వంపై వ్యతిరేక ప్రభావం చూపే అవకాశం ఉందనే చర్చ జరుగుతున్నది.

**గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బిఆర్ఎస్ వే**

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా ఎంపీపీలు, జెడ్పీటీసీలు గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలను మెజారిటీగా బిఆర్ఎస్ కైవసం చేసుకున్నది. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో నాలుగు జెడ్పిటిసి స్థానాలను, మూడు ఎంపీపీ స్థానాలను, మెజారిటీ సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ గెలుపొందింది. కొంత కాలం తర్వాత మారిన రాజకీయ పరిస్థితులలో నియోజకవర్గంలోని చౌటుప్పల్ జడ్పిటిసి సభ్యుడు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి తప్ప మిగిలిన అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు అక్కడక్కడ గెలుపొందిన సర్పంచులు సైతం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో ఎంపీపీ, జడ్పిటిసి సహా 31 గ్రామపంచాయతీ లలో బిఆర్ఎస్ పార్టీ 25 స్థానాలను కైవసం చేసుకుంది. సిపిఐ 2, సిపిఎం ఒక గ్రామపంచాయతీలలో గెలుపొందగలిగింది. కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలతో సరిపెట్టుకున్నది. మునుగోడు ఉప ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీలోనూ కొంత ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరి త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఏ ఏ పార్టీల మధ్య ఎన్నికల పొత్తులు, అవగాహనలు కుదురుతాయో, మునుగోడు నియోజకవర్గంలో ఏ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందో త్వరలో జరిగే ఎన్నికల్లో తేలనున్నది.

## జాతి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దాం..

ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు



**మోతె జూన్ 14 (ప్రజాజ్యోతి):** జాతి సమస్యల పరిష్కారాం కోసం ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు కుటుంబరావు అన్నారు.. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ముప్పై సంవత్సరాల వర్గీకరణ పోరాటంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వర్గీకరణ చేయడంతో మాదిగలకు కొంత మేరకు న్యాయం జరుగుతుందని తెలిపారు.. నేడు మన ముందు జాతికి సమందించిన అనేక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాల్సి ఉందని కృష్ణమాదిగ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ సైనికులవలె పని చేయాలని కోరారు. ఈ నెల 15 నుంచి 20 వ తేది వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల నిర్మాణం చేయడం జరుగుతుందని.ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మారపంగు రామంజయ్య మాదిగ,యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొర్రా మధు సుధన్ ,దోసపాటి చిరంజీవి ,కొండ వెంకన్న, డి ఉపేందర్ ,యు సైదులు, ఉపేందర్ ,తదితరులు పాల్గొన్నారు

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు.




**మునగాల జూన్ 14 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి బుంగరాజు అవగాహన సదస్సును నిర్వహించారు. రైతులు మూడు సంవత్సరాలు సేంద్రియ వ్యవసాయం చేసినట్లయితే సర్టిఫికెట్ ఇస్తారని వాటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బుంగరాజు, ఏఈఓ రేష్మ, కిసాన్ సెల్ అధ్యక్షుడు నర్రా శ్రీపాల్ రెడ్డి ,మొగులూరు గోపి, రైతులు ఇంద్రకరణ్ రెడ్డి, ముసుకుల సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్, శ్రీను, దయాకర్ రెడ్డి, అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదిలో రక్తహీనత తగ్గించాలన్నదే లక్ష్యం

### రక్తహీనతపై రాష్ట్రస్థాయి శిక్షణ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఈ ఏడాది రక్తహీనతను(ఎనీమియా) తగ్గించాలన్న లక్ష్యంతో సంబంధిత శాఖల అధికారులతో కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలపై రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని ఎనీమియా ముక్త్ భారత్ రాష్ట్ర నోడలాఫీసర్ డాక్టర్ ఎల్‌బియస్‌హెచ్ దేవి అన్నారు. ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని హాయ్ ల్యాండ్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శుక్రవారం నాడు నిర్వహించిన శిక్షకులకు శిక్షణా కార్యక్రమం(ఒనీ)లో ఆమె మాట్టాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖలకు చెందిన అధికారులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారులు, డిపిహెచ్ ఎన్వోలు, ఆర్బీయస్కే పీఓలు దాదాపు 150 మంది హాజరయ్యారు. వీరినుద్దేశించి ఆమె మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎనీమియా నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు వారివారి జిల్లాల్లో కింది స్థాయి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన వారు నేర్చుకున్న విషయాలన్నీ కింది స్థాయి వారికి వివరంగా చెప్పి అవగాహన కలిగించాలన్నారు. ఎనీమియా గుర్తించడానికి క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్‌ను పూర్తి చేసి సత్వరం చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆమె కోరారు. రక్త హీనత ఉన్న 5-9 ఏళ్ల మధ్య వయసున్న వారు రోజూ ఒక మాత్ర చొప్పున రెండు నెలలపాటు, అలాగే కౌమార దశలో (10-19 ఏళ్ల మధ్య వయసున్న వారు) వారు రోజుకొక మాత్ర చొప్పున మూడు నెలల పాటు కచ్చితంగా వాడాలన్నారు. రక్తహీనత లేని 5-9 మరియు, 10-19 వయసు వారు వారానికొక మాత్ర తప్పనిసరిగా ఐరన్ మాత్ర వేసుకోవాలి. సంబంధిత ఎఎన్ఎం హిమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించాలన్నారు. స్కూళ్లలో ఐరన్ మాత్రలు ప్రతి నెలా 50 శాతం పంపిణీ జరిగిన వెంటనే ఇండెంట్ పెడితే మిగతా 50 శాతం పంపిణీ చేయడానికి ముందే పంపించే ప్రయత్నం చేస్తామన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత బాధితులకు చికిత్స అందించే విషయంలో ఏమాత్రం అలసత్వం జరక్కుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకపోయినా గర్భిణిలు రోజుకో ఐరన్ మాత్రను 180 రోజులు తప్పకుండా వాడాలని, రక్తహీనత ఉన్నవారు రోజుకు రెండు మాత్రలు వేసుకోవాలని, హిమోగ్లోబిన్ పరీక్షను ప్రతి నెలా ఎఎన్ ఎం చేస్తారన్నారు.మధ్యస్త, తీవ్ర రక్తహీనత ఉన్నవారికి ఐరస్ సుక్రోజ్ ఇంజక్షన్లు ఇస్తారనీ, అవసరాన్ని బట్టి బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కూడా చేస్తారని, ఈ కార్యక్రమాలన్నీ అమలయ్యేలా డిఐఓలు, డిపిహెచ్ఎన్ ఓలు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రక్త హీనత లేని 20 నుండి 49 ఏళ్ల మధ్య వయసున్న మహిళలందరూ తప్పని సరిగా వారానికొక ఐరన్ మాత్ర వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టెస్ట్, ట్రీట్మెంట్, టాక్(టి3) పై పెద్ద ఎత్తున ప్రచారంచేసి అవగాహన కల్పించాలని డాక్టర్ దేవి తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రక్తహానత ఎక్కువగా ఉందని, గిరిజన సంక్షేమ శాఖతో సమన్యయం చేసుకుని దీన్ని నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని. మలేరియా, సికిల్ సెల్ ఎనీమియా, తలసీమియా వ్యాధుగ్రస్తుల్ని గుర్తించి వెంటనే చికిత్స అందించే దిశగా కృషి చేయాలని ఆమె కోరారు. సికిల్‌సెల్ ఎనీమియా నివారణకు ప్రత్యేక మిషన్ ను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా ఉన్నవారిని గుర్తించి జిల్లా స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసి సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నాఆరు. మలేరియాగా నిర్ధారణైన కేసులకు తప్పనిసరిగా ఎనీమియా పరీక్ష కూడా చేయాలన్నారు. వైద్యారోగ్య శాఖ (మలేరియా) డిడి డాక్టర్ రామనాధరావుతో పాటు ఐసిడియస్, విద్యా, గిరిజన సంక్షేమ శాఖల డీడీలు, జేడీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిరుమల హాథిరామ్ మఠంలో తెలుగు పీఠాధిపతులకు అవకాశమివ్వాలి

**హైదరాబాద్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి కొండపై ఉన్న హాథిరామ్ బావాజీ మఠంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన బంజారా పీఠాధిపతులకు మాత్రమే పూజలు చేసే అవకాశం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. శనివారం బంజారాహిల్స్ లోని నివాసంలో పలువురు బంజారా పీఠాధిపతులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. తిరుమలలోని హాథిరామ్ బావాజీ మఠంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బంజారా పీఠిధిపతులకు కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులకు అవకాశం ఇచ్చారని తెలిపారు. తమకు అవకాశం ఇచ్చేలా టీటీడీ చైర్మన్, పాలకవర్గంపై ఒత్తిడి తేవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుతో ఫోన్ లో మాట్లాడారు.

## వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి

### పిసిసి ప్రతినిధుల బృందానికి వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు వినతిపత్రం

**హైదరాబాద్ :** ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు విజ్ఞప్తి చ్జేసారు. ఈ మేరకు శనివారం గాంధీ భవన్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పిసిసి ప్రతినిధుల బృందం ఆయిల్ శీడ్స్కార్పొరేషన్చర్మెన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి వికలాంగుల చర్మెన్ వీరయ్య లను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఎఅఅ మానిఫెస్టో హమీ ప్రకారం అప్పటి కాంగ్రెస్స్ ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ , రాజస్థాన్ ఇటీవల తమిళనాడు రాష్ట్రాల్లో అధికారిక గజెట్, బిల్లు చట్టాల ప్రతులను, ఎఅఅ మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలను× ఆమెకు అందించడం జరిగింది. ఇటీవల తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి వికలాంగులకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ప్రకటన చేసిన వివరాలు కూడా వవ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా అన్ని వివరాలు అందిస్తూ, రాష్ట్రంలో 21 రకాల 20 లక్షల వికలాంగులు దాదాపు 80 లక్షల కుటుంబ సభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆమెకు వివరించారు. త్వరలో క్యాబినెట్ ఆమోదం, కానీ గజిట్, ఆదేశాలు చట్ట సవరణకి వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘాల నెట్ వర్క్ బివజీఎ వివరించారు. వెంటనే అఓ గారితో చర్చించి అధికారిక ఆదేశాలు ఇచ్చి తెలంగాణలో పంచాయితీ మున్సిపాలిటీ స్థానిక సంస్థల్లో మొత్తం 26000 వికలాంగులకు, ప్రత్యేకంగా మహిళలు 13000 మందికి రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వికలాంగుల వారి కుటుంబాల ఓట్లు దాదాపు 80 లక్షల మద్దతు ఉండాలంటే వెంటనే క్యాబినెట్ ఆమోదం, గవర్నర్ ఆర్డినెన్సు, ఆదేశాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు గారు తో పాటు రాష్ట్ర వికలాంగుల సంఘం నాయకులూ గుత్తికొండ కిరణ్, మల్లికార్జున్, రమేష్ , జోకుశ్రినూ, గోదా యశోద, నాగరాజు బృందం వారిలో ఉన్నారు.

## జల దోపిడికి బిజెపి పూర్తి మద్దతు: హరీష్ రావు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ జల దోపిడికి పాల్పడుతోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఎపి నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ బిజెపి నేతలు ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్ లో బనకచర్ల ప్రాజెక్టుపై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఎపి జల దోపిడికి బిజెపికి పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. న్యాయబద్ధంగా రెండు రాష్ట్రాలకు కేంద్రం నీళ్లు పంచాలని.. కానీ ఎపికి బిజెపి మద్దతు తెలుపుతుందని చెప్పారు.పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే నియంత్రించాల్సిన కేంద్రం.. నిధులిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తుందని హరీష్ రావు మండిపడ్డారు. రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డికి, బండి సంజయ్.. ప్రధాన మంత్రితో మాట్లాడి ఎపి నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎపి జల దోపిడిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు.

## మీ సేవలో "ప్రభుత్వ ఆశయాలు ఆవిరి"

**భూదాన్ పోచంపల్లి, జూన్ 14 (ప్రజాజ్యోతి)** ప్రస్తుత కాలంలో ప్రతి పనికి మీ సేవకు వెళ్లాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపును నింపాలనే ఉద్దేశంతో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చేందుకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అయితే మీసేవ నిర్వాహకుల తీరుతో ప్రభుత్వ ఆశయాలు ఆవిరవుతున్నాయి. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంగా మారి ఆరు సంవత్సరాలు గడుస్తుంది. సుమారు 16 వేల జనాభా కలిగిన పట్టణ కేంద్రానికి ఒకే ఒక మీసేవ అందుబాటులో ఉంది. అయితే రేషన్ కార్డులు,కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకునేందుకు పట్టణంతోపాటు ఆయా గ్రామాల ప్రజలు మీ సేవకు వస్తుంటారు. ప్రభుత్వ పరమైన పథకాలన్నీ అమలు చేసేందుకు మీ సేవలోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కానీ పోచంపల్లి మీసేవ నిర్వాహకులు వచ్చే దరఖాస్తుదారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని అలాగే సమయపాలన పాటించడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. గతంలో మీ సేవ నిర్వాహకుడిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.మీ సేవలో వసూళ్ల మోత మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అదనంగా రుసుములు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రజలు మీ సేవ కేంద్రాలను ఆశ్రయించి సర్టిఫికెట్లు, ఇతర సేవలను పొందుతున్నప్పుడు, నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అదనపు రుసుములు వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడిన మీ సేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. సర్టిఫికెట్లు పొందాలంటే వేచి చూడాల్సిందే కుల ,ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే ముందుగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే గతంలో దరఖాస్తు చేసుకున్న వారం లోపే సర్టిఫికెట్లు వచ్చేవి. కానీ ప్రస్తుతం మీసేవ నిర్వాహకుల నిర్లక్ష్యంతో సుమారు 15 నుండి 20 రోజులు సమయం పడుతుందనీ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకుందామంటే నిర్వాహకుల లోపంతో కాలయాపన జరుగుతుంది. తీరా అప్లికేషన్ గడువు దగ్గరికి వచ్చేసరికి సర్వర్లు మొరాయిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

## గేదెలు కాసేందుకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి



**కోదాడ టౌన్, జూన్ 14 ( ప్రజా జ్యోతి):** చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భాతరాజు మైసయ్య (52) గేదలు మేపేందుకు రోజు మాదిరిగా ఈరోజు కూడా మేపేందుకు వెళ్ళాడు. గేదెలు లను చెరువులో నీరు తాపిస్తున్న క్రమంలో వాటిని చెరువులో నుంచి పైకి అల్లించే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి మైసయ్య చెరువులో మునిగిపోయాడు పక్కనే గేదెల కాస్తున్న మరో మహిళ నాగమణి చూసి తన కుమారుడు అంజి కి ఫోన్ చేయగా అతను మరొక ఇద్దరు వ్యక్తులు వచ్చి చెరువులోకి దూకి అతనిని బయటకి తీశారు. అతను అప్పటికే చనిపోయి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.